సాక్షి
ములుగు
శుక్రవారం । 23 । మే । 2025



అన్నారం బరాజ్‌ను పరిశీలించిన ఈఎన్‌సీ జనరల్

- 8లో▸

మహదేవపూర్ మండలం అన్నారం బరాజ్‌ను ఇరిగేషన్‌శాఖ ఈఎన్‌సీ జనరల్ అనిల్‌కుమార్ గురువారం పరిశీలించారు.



దూసుకొచ్చిన మృత్యువు..

కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి నది పుష్కర స్నానానికి వస్తూ ఇద్దరు భక్తులు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు.

- 8లో▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం
36.2⁰ /22.7⁰

జిల్లాలో ఉదయం వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం పలుచోట్ల ఆకాశం మేఘావృతమై మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

ఆదివాసీలకు న్యాయం చేయాలని వినతి



వెంకటాపురం(కె): పాలెం ప్రాజెక్టు కాల్వలో భూములు కోల్పోయిన కమ్మరిగూడెం ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ మహేందర్ జీకి గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ కమ్మరిగూడెం ఆదివాసీలకు చెందిన 33 ఎకరాల సాగు భూముల నుంచి ప్రాజెక్టు కాల్వ వచ్చి భూములు నష్టపోయారని తెలిపారు. ఆ రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు పూనెం గోవర్ధన్, వంశీ, నవీన్‌బాబు పాల్గొన్నారు.

చేపల వేటకువెళ్లి వ్యక్తి మృతి

మంగపేట: మండల పరిధిలోని నర్సింహాసాగర్ సమీపంలోని మల్లూరువాగు మధ్యతరహా ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు బాలన్నగూడెం పంచాయతీ పరిధిలోని నీలాద్రిపేటకు చెందిన పాయం రాంమూర్తి(45) వెళ్లి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన బుధవారం చోటుచేసుకోగా గురువారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొందరు బుధవారం మధ్యాహ్నం చేపలు పట్టేందుకు ప్రాజెక్టుకు వెళ్లారు. వారికి కొంత దూరంలో రాంమూర్తి సైతం చేపలు పట్టేందుకు దిగాడు. సాయంత్రం గ్రామస్తులంతా ఇంటికి వస్తుండగా రాంమూర్తి కనిపించలేదు. దీంతో వారంతా వెంటనే ప్రాజెక్టు వద్దకు వెళ్లి చూడగా అతని దుస్తులు ఒడ్డుపై కనిపించాయి. రాంమూర్తి కోసం వెతకగా ఒడ్డుకు ఆనుకుని అతని మృతదేహం కనిపించింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలిపి నీలాద్రిపేటలోని ఆయన ఇంటికి మృతదేహాన్ని చేర్చగా కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడికి భార్య సుశీల, కుమారుడు పవన్ ఉన్నారు.

నకిలీ విత్తనాలు అరికట్టాలి



ములుగు రూరల్: నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజద్ పాషా అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టాలని కోరుతూ వ్యవసాయ అధికారికి గురువారం వినతి పత్రాన్ని జిల్లా రైతుసంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ.అంజద్ పాషా మాట్లాడుతూ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం(కె), వాజేడు, కన్నాయిగూడెం తదితర మండలాల్లో నకిలీ మొక్కజొన్న విత్తనాలతో ఇద్దరు రైతులు ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతాంగాన్ని ఆదుకుని నకిలీ విత్తనాలను, పురుగు మందులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమేష్, రామయ్య, పైడి, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఆర్టీసీ విస్తృత సేవలు

భూపాలపల్లి అర్బన్: కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు విస్తృత సేవలు అందిస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రతి రోజు 300 బస్సు ట్రిప్పులు నడుపుతున్నట్లు తెలిపారు. హనుమకొండ, భూపాలపల్లి, హైదరాబాద్, ఖమ్మం, తొర్రూరు, నర్సంపేట, మంథని, గోదావరిఖని, మంచిర్యాల. కరీంనగర్, వేములవాడ ఇతర ప్రాంతాల నుంచి బస్సు సర్వీసులు నడుస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సుమారు 40వేల మంది ప్రయాణికులకు రవాణా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు సొంత వాహనాలలో కాకుండా ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలని కోరారు.

జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఇలా..

హనుమకొండ	2,898
వరంగల్	3,197
జీఎస్ భూపాలపల్లి	7,111
జనగామ	1,068
ములుగు	4,555
మహబూబాబాద్	826



భూభారతి.. సమస్యల హారతి

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

ఆరు పైలట్ మండలాల నుంచి 19,655 దరఖాస్తులు

- సదస్సుల ద్వారా అర్జీల స్వీకరణ..
- సాదాబైనామాలకే ఎక్కువ ప్రాధాన్యం
- ఆతర్వాత అసైన్డ్, వారసత్వ మార్పిడిలు
- ప్రధానంగా 12 అంశాలపై అర్జీలు
- ఆన్‌లైన్ పోర్టల్‌కూ దరఖాస్తులు..
- క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులు

సాక్షిప్రతినిధి, వరంగల్: ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చింది. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేసింది. తర్వాత జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి సదస్సులు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాలకు సంబంధించి.. నడికూడ (హనుమకొండ జిల్లా), వర్ధన్నపేట (వరంగల్), వెంకటాపురం (ములుగు), దంతాలపల్లి (మహబూబాబాద్), స్టేషన్ ఘన్‌పూర్ (జనగామ), రేగొండ (జేఎస్ భూపాలపల్లి) మండలాలను 'పైలట్'గా ఎంచుకున్నారు. ఆరు మండలాల నుంచి మొత్తం 19,655 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ధరణి పోర్టల్‌లో నిక్షిప్తం చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. భూభారతి సదస్సులు, దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలనలపై 'గ్రౌండ్‌రిపోర్ట్'.

పైలట్ మండలాల వారీగా ఇదీ పరిస్థితి..

- హనుమకొండ జిల్లా నడికూడలో రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 2,695 అర్జీలు రాగా, సదస్సులు ముగిశాక 203 అర్జీలు తహసీల్దారు కార్యాలయంలో రైతులు అర్జీలు పెట్టుకున్నారు. మొత్తం 2,898 అర్జీల్లో అత్యధికంగా 1,456 సాదాబైనామా, 481 అసైన్డ్ సవరణ, 331 డీఎస్ పెండింగ్, 223 వారసత్వ మార్పిడి కోసం దరఖాస్తులు చేసుకున్నారు. భూవిస్తీర్ణంలో తేడా తదితర అంశాలపై అర్జీలు అందగా.. ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రెవెన్యూ గ్రామాల వారీగా నాలుగు బృందాలు పనిచేస్తున్నాయి.
- వరంగల్ జిల్లాలో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వర్ధన్నపేట మండలంలో 3,197 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ సదస్సుల్లో 2,917 దరఖాస్తులు రాగా.. తహసీల్దార్ కార్యాలయంలో 280 దరఖాస్తులు రైతులు ఇచ్చారు. వీటిలో అత్యధికంగా 1,415 సాదాబైనామాలు రాగా.. ఆతర్వాత అసైన్డ్ భూములకు సంబంధించి 746 దరఖాస్తులు వచ్చాయి. వారసత్వ భూమార్పిడి కోసం ఏకంగా 192 దరఖాస్తులు వచ్చాయి. ఉన్న భూమి కంటే తక్కువ నమోదైన వారు 155 మంది ఉన్నారు.
- జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో సదస్సులు ముగిసినప్పటికీ దరఖాస్తులు స్వీకరిస్తుండగా.. మొత్తం 1,068 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. సాదాబైనామా మినహా మిగిలిన దరఖాస్తుల్లో 40శాతానికి పైగా.. సమస్యలు పరిష్కారమయ్యాయి. మొత్తంగా భూభారతి చట్టంతో భూసమస్యల పరిష్కారంలో సత్ఫలితాలు వస్తున్నాయని అధికారులు, రైతులు చెబుతున్నారు.
- ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 4,555 దరఖాస్తులు వచ్చాయి. గడువు ముగిసినప్పటికీ తహసీల్దార్ కార్యాలయంలో పలువురు వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తున్నారు.

అంశాలు, జిల్లాల వారీగా అర్జీల వివరాలు..

అంశాలు	హనుమకొండ	వరంగల్	భూపాలపల్లి	జనగామ	ములుగు	మహబూబాబాద్
సాదాబైనామా	1,456	1,415	1,999	422	2,801	246
అసైన్డ్	481	746	1,362	35	732	60
వారసత్వ మార్పిడి	223	192	290	140	430	56
భూ విస్తీర్ణంలో తేడాలు	134	155	338	84	101	101
డీఎస్ పెండింగ్	331	45	247	29	100	20
మ్యుటేషన్ పెండింగ్	16	33	06	41	20	23
మిస్సింగ్ సర్వే నంబర్లు	08	30	23	05	100	37
ఇనామ్–ఓఆర్‌సీ జారీ	119	28	00	07	01	07
భూ వివరణ	00	22	01	11	203	02
భూ సేకరణ	14	05	08	23	03	29
పేరు సరిచేయుట	21	04	19	11	21	22
నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు	07	01	03	19	24	10
38 –ఈ ధ్రువపత్రం	00	01	00	00	19	00
ఇతర దరఖాస్తులు	88	520	2815	241	00	213

అధిక సంఖ్యలో అర్జీలు.. క్షేత్రస్థాయి పరిశీలన..

భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సదస్సుల్లో అర్జీలు అధికసంఖ్యలో వచ్చాయి. ఉమ్మడి వరంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలాల్లో ఈనెల 5 నుంచి 18 తేదీల వరకు సదస్సులు నిర్వహించారు. ఈఆరు మండలాల్లోని గ్రామాల నుంచి మొత్తం 19,655 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా అర్జీదారులు సాదాబైనామా, అసైన్డ్, వారసత్వ మార్పిడిలను ఎక్కువగా అడిగారు. భూ విస్తీర్ణంలో తేడాలు, భూములు నిషేధిత జాబితాలోకి ఎక్కడం, భూ హద్దుల సమస్య, పేర్లు సరిచేయడం, సర్వే నంబర్ల మిస్సింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. 19,655 అర్జీల్లో 8,339 సాదాబైనామా, 3,416 అసైన్డ్, 1,331 వారసత్వ మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్నారు. భూవిస్తీర్ణంలో తేడాల సవరణ కోసం 910 మంది అర్జీ పెట్టుకోగా.. మిగిలిన 5,659 దరఖాస్తులు వివిధ అంశాలపై ఉన్నాయి. ఇదిలా ఉంటే.. పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో రైతులకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించి రసీదులు అందజేసిన అధికారులు, ఆవివరాలను భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. దరఖాస్తుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రెవెన్యూ గ్రామాల వారీగా ఆరు మండలాల్లో 21 ప్రత్యేక బృందాలను నియమించగా.. వారు దరఖాస్తుదారులకు నోటీసులు అందజేసి వారి సమక్షంలోనే సర్వేయర్, రెవెన్యూ బందాలు భూములను పరిశీలించేందుకు వెళ్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో రైతుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని గుర్తించి, వెంటనే సరిచేస్తారు. ఈ భూసమస్యలను రెవెన్యూ సెటిల్మెంట్ రిజిస్టర్ (ఆర్‌ఎస్‌ఆర్)లలో సవరణ చేస్తారు. ఆరు మండలాల ఫీడ్ బ్యాక్‌తో జూన్ మొదటి వారంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్నారు.

ఎలాంటి వివాదాలు లేని పట్టా భూముల్లో ఉన్న సమస్యలను 40 శాతానికి పైగా పరిష్కారమయ్యాయి. మొత్తంగా భూభారతి చట్టంతో సత్ఫలితాలు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు.

- జేఎస్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 7,111 దరఖాస్తులు వచ్చాయి. సాదాబైనామా మినహా మిగిలిన దరఖాస్తుల్లో 30 శాతానికిపైగా సమస్యలు పరిష్కారమయ్యాయి. మొత్తంగా భూభారతి చట్టంతో సత్ఫలితాలు వస్తున్నాయని అధికారులు, రైతులు చెబుతున్నారు.

20 ఏళ్ల నుంచి ఇప్పటికీ పట్టాకాలేదు..



సర్వేనంబర్ 161లో 1-01 ఎకరం భూమి ఉంది. మా తండ్రి వాటా కింద 20 ఏళ్ల కింద ఇచ్చిన భూమి ఇప్పటికీ నా పేరు మీద పట్టా కాలేదు. రెవెన్యూ అధికారులు మోకా మీదికి రాకుండానే గ్రామ పంచాయతీలో రికార్డులు చూసి గత పహాణీల్లో నీ పేరు లేదు కాబట్టి పట్టా చేయమని చెప్పారు. తాతలిచ్చిన ఆస్తులకే పట్టాలు చేయడం లేదు. గత ప్రభుత్వం ధరణిలో చేయకపోవడం వల్ల భూభారతి చట్టంలో దరఖాస్తు చేసుకున్నా.

- శెట్టి సంపత్, వెంకటాపురం(ఎం)

వారసత్వ భూమి పట్టా కోసం..



జాలుబావుల్లో సర్వేనంబర్ 58, 67, 68లో రెండెకరాల 10 గుంటలు చెలుక నా పేరు, మా అన్న కొండ లింగయ్య పేర్లపై పట్టా కావాల్సి ఉంది. గత ప్రభుత్వంలో అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేకుండాపోయింది. అప్పుడు ధరణిలో చేయకపోవడం వల్ల భూభారతి చట్టంలో దరఖాస్తు చేసుకున్నం. ఈభూమిలో మా తాత వారసత్వంతో పాటు కొన్ని భూమి కూడా ఉంది.

- కొండ భూపాల్, రైతు, దంతాలపల్లి

భూభారతితో సత్వర పరిష్కారం..



భూభారతి చట్టంతో భూసంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే అయ్యే అవకాశాలు ఉన్నాయి. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటికే నలభై శాతానికి పైగా పరిష్కరించాం. కలెక్టర్ ఆదేశాల మేరకు భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నాం. మొదట పైలట్‌ప్రాజెక్టుగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో పూర్తి చేస్తున్నాం.

- వెంకటేశ్వర్లు, తహసీల్దార్, స్టేషన్‌ఘన్‌పూర్

పాస్ బుక్ కోసం...



నాకు రామన్నగూడెం శివారులో 24 గుంటల అసైన్డ్ భూమి ఉంది. గత ప్రభుత్వంలో సర్వే నిర్వహించారు. కానీ, ఇప్పటివరకు పట్టా కాలేదు. భూభారతి సదస్సులో పట్టా పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేశా.

- జంగేటి సంజీవ్, రామన్నగూడెం, రేగొండ మండలం

డిజిటల్ భూముల రీసర్వేపై అవగాహన సదస్సు



రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బీసీ మల్లిగూడెం పంచాయతీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ డిజిటల్ భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్ జీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల పరిధిలోని డిజిటల్ భూ సర్వేకు పైలట్ ప్రాజెక్టుగా నూగూరు(జీ) గ్రామం ఎంపికైందని తెలిపారు. అనంతరం రైతులకు డిజిటల్ భూముల రీ సర్వే వివరాలపై అవగాహన కల్పించారు. పలువురు రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మిరాజయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.300 కూలి వచ్చేలా పని చేయించాలి

- ఏపీఓ రాజు



అధికారులకు సూచనలు చేస్తున్న రాజు

వాజేడు: ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు రోజుకు రూ.300 కూలి వచ్చేలా పనులు చేయించాలని ఏపీఓ రాజు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలు క్షేత్ర స్థాయిలో రూ.300 సరిపోను పని చేయకపోవడం వల్లే డబ్బులు తక్కువగా వస్తున్నాయని తెలిపారు. కూలీలకు ఈ విషయం వివరించి డబ్బులు ఎక్కువ వచ్చేలా పనులను చేయించాలన్నారు. అందుకు తగిన విధంగా మార్క్ చేయాలని సూచించారు. ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ విజయ తదితరులు ఉన్నారు.

'కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్'

భూపాలపల్లి అర్బన్: మావోయిస్టు నేత నంబాల కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్ అని.. పట్టుకొని కాల్చి చంపారని ఎమ్మెల్సీ కోదండరాం మండిపడ్డారు. జిల్లాకేంద్రంలోని ఓ వివాహానికి కోదండరాం గురువారం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ అనేక మందిని ఇలాగే ఎన్‌కౌంటర్ చేసి చంపారన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌పై చాలా అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు.

అత్యాధునిక సౌకర్యాలతో రైల్వేస్టేషన్లు

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- వరంగల్ రైల్వేస్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, కావ్య, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ సుధారాణి

- ఖిలా వరంగల్

- వివరాలు 8లో▸

ఎమ్మెల్సీని కలిసిన ఏరియా జీఎం



భూపాలపల్లి అర్బన్: ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాంను గురువారం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకేంద్రంలోని ఇల్లంద్ క్లబ్‌లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కోదండరాం హాజరయ్యారు. ఎమ్మెల్సీని సన్మానించి సింగరేణి ప్రస్తుత స్థితిగతులను చర్చించినట్లు జీఎం తెలిపారు.

ప్రాణహిత పరవళ్లు.. కాళేశ్వరం విరాజిల్లు!

మేఘం నీళ్లను కుమ్మరించినా.. ఈదురుగాలి చల్లగా పలకరించినా.. నేల చిత్తడిగా మారినా.. భక్తుల నిష్ఠ చెక్కు చెదరలేదు. రాష్ట్రాలు దాటి వచ్చిన వారు కొందరైతే.. గంటలకు గంటలు ప్రయాణించి వచ్చిన వారు ఇంకొందరు. భక్తజనులతో కాళేశ్వరాలలయం, నదీ పరిసరాలు కిక్కిరిశాయి. పుణ్యస్నానమాచరించిన అనంతరం గోదావరికి ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరముక్తీశ్వరుణ్ని దర్శించుకునేందుకు పోటెత్తారు. గురువారం సుమారు లక్షమందికి పైగా భక్తులు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు.

- మరిన్ని ఫొటోలు 8లో▸






నీటిని వదులుతూ..




పుష్కర స్నానం ఆచరించేందుకు వస్తున్న భక్తులు



పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి..

ములుగు: దళితుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం భాగ్యరెడ్డి వర్మ అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్ అన్నారు. దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన సంఘ సంస్కర్త, ఆది ఆంధ్రసభ వ్యవస్థాపకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ అధికారి లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా హాజరై భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శబరీశ్ ముఖ్యఅతిథిగా హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పించి భాగ్యరెడ్డి వర్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డీపీఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్‌ఐలు స్వామి, సంతోష్, వెంకటనారాయణ, ఎస్సై జగదీశ్, ఆర్ఎస్సై సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.





భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ దివాకర, అధికారులు, ఎస్పీ శబరీశ్

నదికి మొక్కుతున్న హనుమాన్ మాలధారులు



నదిలో పూజలు చేస్తున్న భక్తులు





నదికి నవరత్నమాల హారతి ఇస్తున్న పండితులు



పులకించిన పుష్కరిణి..



ఎంపీ ఈటల రాజేందర్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు



నదిలో దీపంతో నమస్కరిస్తున్న యువతి



పుష్కరఘాట్ వద్ద భక్తుల సందడి



నదికి పూజలు చేస్తూ..



నదిలో దీపం వదులుతున్న యువతులు



జలకాలాటలో యువతి



ఎడ్లబండ్లలో పుష్కరస్నానానికి వెళ్తున్న భక్తులు



దీపంతో యువతి..

దూసుకొచ్చిన మృత్యువు..

పుష్కరాలకు వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన కారు

- ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరి మృతి, తొమ్మిది మందికి గాయాలు
- కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్రగాయాలు
- కాటారం మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో ఘటన



రజిత (ఫైల్)



సంఘటనా స్థలంలో నుజ్జునుజ్జయిన ఆటో



విష్ణు (ఫైల్)

కాటారం: కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి నది పుష్కర స్నానానికి వస్తూ ఇద్దరు భక్తులు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. జయశంకర్‌భూపాలపల్లి కాటారం మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో కమలాపూర్ క్రాస్ సమీపంలో జాతీయ రహదారి 353(సి)పై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు భక్తులతో వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టడంతో ఇద్దరు మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న మిగిలినవారు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కుమ్మరిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన గుంటుక నరసింహ, ఆయన భార్య సంధ్య, అక్క శ్రీరాముల శోభ, చెల్లి పాల రజిత(28), శోభ కుమారుడు విష్ణు(21), కుటుంబ సభ్యులు మణెమ్మ, వివన్, శాన్విత, విశృత్, మోక్షిత్‌లు ఆటోలో కాళేశ్వరం పుష్కర స్నానం కోసం బయల్దేరారు. అదేసమయంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు భక్తులు పుష్కర స్నానం చేసి కారులో తిరుగుప్రయాణమయ్యారు. మేడిపల్లి అటవీ ప్రాంతంలో కమలాపూర్ క్రాస్ సమీపంలో కారు డ్రైవర్ విశ్వాంత్ అతివేగంతో ముందు వెళ్తున్న మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీ కొట్టాడు. దీంతో ఆటో ఎగిరిపడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న పదకొండు మందికి గాయాలపాలయ్యారు. వీరిలో పాల రజిత, శ్రీరాముల విష్ణులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా రజిత, విష్ణు మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి సైతం తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. క్షతగాత్రులు భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హనుమకొండలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సైలు అభినవ్, గీతారాథోడ్ పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అలుముకున్న విషాదఛాయలు..

చిట్యాల: మేడిపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్యాల మండలం కుమ్మరిపల్లికి చెందిన పాల రజిత, శ్రీరాముల విష్ణు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన గుంటకు సమ్మయ్య చిన్న కూతురు రజితకు వివాహం కాగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. పుష్కర స్నానానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాలనే ఆశతో రజిత బుధవారం గ్రామానికి వచ్చింది. అదే విధంగా సమ్మయ్య పెద్ద కూతురు శోభ కుమారుడైన శ్రీరాముల విష్ణు హనుమకొండలో బీ.టెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చాడు. ఈక్రమంలో ఇలా ప్రమాదంలో మృతిచెందారు.

అత్యాధునిక సౌకర్యాలతో రైల్వేస్టేషన్లు

- కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ
- వరంగల్ రైల్వేస్టేషన్‌ను వర్చువల్‌గా పునఃప్రారంభించిన ప్రధాని మోదీ
- హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాల ప్రదానం



మాట్లాడుతున్న కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, పక్కన మంత్రి పొంగులేటి, మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, ఎంపీలు ఈటల, డీకే అరుణ, కావ్య, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

ఖిలా వరంగల్: ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి ఇతర దేశాలతో పోటీ పడే విధంగా రైల్వేస్టేషన్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.25.41 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేసిన వరంగల్ రైల్వేస్టేషన్‌ను గురువారం రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పునఃప్రారంభించారు. ఈసందర్భంగా వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో రైల్వేశాఖ దక్షిణమధ్య రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ అధ్యక్షతన ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరై మాట్లాడారు. అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అమృత్ భారత్ పథకంలో స్టేషన్లు అభివృద్ధి చెందాయన్నారు. రూ.25 కోట్లతో కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులకు జరుగుతున్నాయని, కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యాధునిక హంగులతో రానున్న 30 సంవత్సరాల్లో రైల్వేలను ఆధునీకరించే విధానంలో వృద్ధులు, దివ్యాంగులకు టాయిలెట్స్, వెయిటింగ్ రూమ్స్, ఎస్కలేటర్స్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు తీసుకురావడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్‌పోర్ట్ రన్‌వే విస్తరణ కోసం భూమిని కేటాయించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

కళావైభవం ఉట్టిపడేలా స్టేషన్ : శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.25.41 కోట్ల వ్యయంతో కాకతీయ కళావైభవం ఉట్టిపడేలా వరంగల్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే కాకుండా అన్ని స్టేషన్లను అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి చేయాలని కోరారు.



స్టేషన్ల ఆధునికీకరణ అభినందనీయం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్రంలోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వేస్టేషన్లను ఆధునికీకరించి ప్రారంభించినందుకు ప్రధాని మోదీకి రాష్ట్రం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అదే విధంగానే వరంగల్ నగరం అభివృద్ధి సాధించాలని అన్నారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతున్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ప్రకటించాల్సిన అవసరం ఉందని అన్నారు.

రూ.425 కోట్లతో చర్లపల్లి నిర్మాణం : ఎంపీ ఈటల రాజేందర్

ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో సమపాళ్లలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.425 కోట్ల వ్యయంతో చర్లపల్లి టర్మినల్‌ను అత్యాధునిక హంగులతో నిర్మించినట్లు తెలిపారు.

కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి: ఎంపీ కడియం కావ్య

కాకతీయుల కళలు ప్రతిబింబించేలా వరంగల్ రైల్వేస్టేషన్ నిర్మించడం అభినందనీయమన్నారు. అమృత్ భారత్ పథకం కింద కాజీపేట రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రారంభించుకుంటామన్నారు. కాజీపేట రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని, రైల్వేశాఖ ద్వారా బస్‌స్టేషన్ నిర్మించాలని కోరారు.

103 స్టేషన్లు దేశానికి అంకితం: ఎంపీ డీకే అరుణ

అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా 103 స్టేషన్లను మౌలిక సదుపాయాలు, సకల సౌకర్యాలు కల్పించి ప్రధాని చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేసినట్లు తెలిపారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవంలో ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. భద్రకాళి అమ్మవారి గీతం, సిందూర్ ప్రత్యేక గీతానికి సైనిక దుస్తుల్లో కళాకారులు చేసిన నృత్యాలు అలరించాయి.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

వరంగల్ రైల్వేస్టేషన్‌ను గురువారం రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పునఃప్రారంభించగా.. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రైల్వే అధికారులు ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, కలెక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ప్రేమేందర్‌రెడ్డి, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ చింతకాల అనిల్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ నర్సంపేట రోడ్‌కి 8 KM దూరంలో లక్ష్మీపురంలో కాదకనాథ్ ఫామ్‌లో 120గ॥ 6 లక్షలు. కొన్నవారికి ప్రతి నెల ఆదాయం 6 వేలు, 100 నెలలు ఇవ్వబడును. 2 లక్షల డౌన్ పేమెంట్‌తో వాయిదాలలో ప్లాట్. 9110773550 [WA-7564]

PROPERTY FOR SALE

■ Commercial Main Road G+2 BUILDING East Facing 133 Sq.Yards, Earning 50K Rents is for Sale. Pochamma Maidan. C/W 9121591103. [HA-11809]

SERVICES

■ కపిల్ చిట్స్‌లో బ్రోకెన్ చిట్స్ కలవు. ష్యూరిటీ పెట్టి స్పాట్ క్యాష్ ఇప్పించబడును. ఆసక్తి గలవారు సంప్రదించండి: 8790379618. [WA-6599]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. 9389214214 [H-783416]

BUSINESS SERVICES

■ ITR / Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి: 7406393937 [HA-462]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 91600 77916 స్పాట్ క్యాష్. [H-783415]

CHANGE OF NAME

■ I, MD. JAKIR HUSSAIN, S/o: MD. JAFFAR HUSSAIN, R/o. H.No: 47-5-1449/1, Beside: Telangana Minority Residential Junior College, Peddamma Gadda, Hanamkonda (M), Hanamkonda district, Telangana - 506006 have by declared that I have Changed my name as MOHD. ZAKIR HUSSAIN (New name) for all future purposes. [SCA25004070]

సిరి అసోసియేట్స్

■ హౌస్, మార్టిగేజ్, పర్సనల్, ఓపెన్ ప్లాట్స్, రేకుల & గూన పెంకు ఇళ్లపై సిబిల్ లేకున్నా రుణాలు ఇప్పించబడును. సెల్: 9666142226. [SCA25003998]

BUSINESS OFFER

■ మేము తయారు చేసే రూ॥25/-, 30/-, 35/- ధర గల పొచులు, చికెన్ పచ్చడి, మటన్, చేప, రొయ్యలు, నాటుకోడి పచ్చళ్ళు కిరాణం & ఇతర షాపులకు తిరిగి అమ్ముటకు స్త్రీ/పు॥ కావలెను. 81439 09459. [SCA 25004074]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

వరంగల్	9705748198
నర్సంపేట	9553955722
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
పరకాల	9010299096
జయశంకర్ భూపాలపల్లి	9705748198

WANTED

■ PROs needed for Getting Candidates for Computer Institute in Hanamkonda should do Admissions and Explain about Courses. Freshers can also apply. Send Resumes to hr@megainformatics.com and Whatsapp: 085230 92239. [SCA25003965]

■ Wanted Computer Operator to Work in Stone Crusher at ChilpurGutta (V&M), Stn.Ghanpur. Cont: 9642002215. [WA-7565]

■ ప్రముఖ హోంకేర్ సంస్థ Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు. కావలెను. జీ: 18,000 to 24,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051. [SCA25003970]

■ మా నూతన హోటల్ నందు పని చేయుటకు టిఫిన్ మరియు మీల్స్ చేయడానికి మాస్టర్స్ కావలెను. జీతం + వసతి ఇవ్వబడును. 9059634274, 9908634274. [HA-225251]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఝాన్సీరెడ్డికి హైకోర్టు నోటీసులు



నోటీసులు అందుకున్న ఝాన్సీరెడ్డి దంపతులు

పాలకుర్తి: ఫెమా నిబంధనలు ఉల్లంఘించి భూములు కొనుగోలు చేసిందనే కారణంతో పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసు జారీ చేసింది. 2017లో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో ఝాన్సీరెడ్డి, డాక్టర్ రాజేందర్‌రెడ్డి దంపతులు 75 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. అమెరికా పౌరసత్వం కలిగిన ఝాన్సీరెడ్డి స్వదేశంలో భూమి ఎలా కొనుగోలు చేస్తుందంటూ వర్ధన్నపేట మండలం ఇల్లందకు చెందిన దామోదర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 1న హైకోర్టులో జడ్జి సీవీ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై జూన్ 19 లోపు వివరణ ఇవ్వాలని ఝాన్సీరెడ్డి, డాక్టర్ రాజేందర్‌రెడ్డి దంపతులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరితోపాటు రెవెన్యూ అధికారుల వివరణ కోరింది. గుర్తూరులో కొనుగోలు చేసిన 75 ఎకరాల భూమిలో ఝాన్సీరెడ్డి దంపతులు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సెంటర్ నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన పూర్తి చేసి పనులకు శ్రీకారం చుడుతున్న తరుణంలో హైకోర్టు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి.. ఝాన్సీరెడ్డికి కోడలు కావడం గమనార్హం.

పుష్కరాలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



రాజమ్మ (ఫైల్)

భూపాలపల్లి రూరల్: పుష్కరాలకు వెళ్తున్న మహిళను బొగ్గు టిప్పర్(లారీ) ఢీకొట్టడంతో మృతిచెందిన ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని మహాముత్తారం మండలం మీనాజీపేటకు చెందిన జిల్లాల రాజమ్మ (65) కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లేందుకు మీనాజీపేట నుంచి బంధువుల కారులో భూపాలపల్లికి చేరుకొని అంబేడ్కర్ సెంటర్‌లో దిగింది. అక్కడనుంచి బస్టాండ్ వైపునకు సిగ్నల్ క్రాస్ చేస్తున్న క్రమంలో తాడిచెర్ల నుంచి జెన్‌కోకు బొగ్గులోడుతో వస్తున్న టిప్పర్.. రాజమ్మను ఢీకొని నడుము భాగంపైనుంచి వెళ్లింది. దీంతో అపస్మారకస్థితిలో ఉన్న రాజమ్మను స్థానికులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే రాజమ్మ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి (వరుసకు) కుమారుడు రాంచంద్రం ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

డిగ్రీ సెమిస్టర్ రీ వాల్యుయేషన్ పూర్తి

- ఒకటి రెండురోజుల్లో ఫలితాలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో డిగ్రీ కోర్సుల బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను పరీక్షల విభాగం అధికారులు ఈ ఏడాది మార్చి 4న వెల్లడించిన విషయం తెలిసిందే. అనంతరం అదే నెలలో విద్యార్థుల నుంచి రీవాల్యుయేషన్‌కు పరీక్షల విభాగం అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా.. సుమారు 23 వేల మంది దరఖాస్తు చేసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు రీవాల్యూయేషన్ ప్రక్రియ ఇటీవల పూర్తికావడంతో ఒకటి రెండు రోజుల్లో ఫలితాలను వెల్లడించాలనే యోచనలో పరీక్షల విభాగం అధికారులు ఉన్నారు. అయితే రీవాల్యూయేషన్ ఫలితాలు వెల్లడించకుండానే మొదటి, మూడో, ఐదో సెమిస్టర్లకు సంబంధించి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించేందుకు ఫీజులు వసూలు చేసి, పరీక్షల టైంటేబుల్ వెల్లడించారు. ఈనెల 14 నుంచి డిగ్రీ కోర్సుల 2, 4, 6 సెమిస్టర్ల పరీక్షలతోపాటు 5వ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షలు కూడా నిర్వహించేందుకు ఇప్పటికే టైం టేబుల్‌ను విడుదల చేశారు. వాస్తవంగా మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేస్తే బెనిఫిట్ పొందిన విద్యార్థులు మళ్లీ రాసే అవసరం ఉండదు. అందువలన రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

అన్నారం బరాజ్‌ను పరిశీలించిన ఈఎన్‌సీ జనరల్



పరిశీలిస్తున్న అనిల్‌కుమార్, తదితరులు

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అన్నారం బరాజ్‌ను ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ జనరల్ అనిల్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన తుది నివేదిక ప్రకారం బరాజ్‌లో కొన్ని పరీక్షలు చేయాల్సి ఉందని, డౌన్ సీమ్, అప్ సీమ్‌లో పేరుకుపోయిన ఇసుకను తొలిగించి పరీక్షలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓఅండ్‌ఎం నిర్వహణ పూర్తయిన నేపథ్యంలో బరాజ్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్‌ఈ సత్యనారాయణ, ఈఈ యాదగిరి, ఇంజనీర్లు ఉన్నారు.

వరంగల్ ఓపెన్ జైలులో సికా అధికారుల తనిఖీ

ఖిలా వరంగల్: వరంగల్ మామునూరులోని ఓపెన్ జైలును సికా ప్రత్యేక సంస్థ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపెన్ జైలులో ఉన్న 19 మంది జీవిత ఖైదీలు, సిబ్బందితో కలిసి మొత్తం 40 మంది వరకు ఉన్నారు. సికా సంస్థ అధికారులు తనిఖీ చేసిన సమయంలో ఖైదీల వద్ద 5 సెల్‌ఫోన్లు, బ్లూటూత్, గుట్కాప్యాకెట్లు లభ్యమైనట్లు సమాచారం.